


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం మార్చి 07 2025 | సంపుటి :0 | సంచిక : 144 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## జానారెడ్డి నివాసానికి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లారు. అరగంటకు పైగా వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఎమ్మెల్సీ ఫలితాలు, క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డిని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన శ్రీపాల్‌రెడ్డి కలిశారు.

## తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీలకు ప్రధాని మోదీ విషెస్

తెలుగు రాష్ట్రాల్లో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.



2 లో

# 'ఉత్తరం' ఉత్తదేనా?..
# ఐదు జిల్లాల్లో కారు తకరారు

క్రమంగా బలపడుతున్న కాషాయ దళం

వరుస దెబ్బలతో గులాబీ లీడర్ల బెంబేలు

3 ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేయని బీఆర్ఎస్

ఇక ఎన్నికలన్నీ బీజేపీ Vs కాంగ్రెస్సేనా?

ఐదు జిల్లాల పరిధిలో 54 అసెంబ్లీ స్థానాలు


బీఆర్ఎస్ గెలిచింది 12 అందులోంచి నలుగురు జంప్

బీజేపీకి ఏడు సెగ్మెంట్లు..కాంగ్రెస్ గెలిచింది 35

ఎంపీ ఎన్నికల్లో కారు జీరో.. బీజేపీకి 3, కాంగ్రెస్ 4

పూలమ్మిన చోటే కట్టెలమ్ముతున్న గులాబీ పార్టీ

మిగతా 2లో




హైదరాబాద్: ఉత్తర తెలంగాణ ఉద్యమాల ఖిల్లా.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఐదు జిల్లాల్లో ఇవాళ కారు పార్టీ తకరారు పడుతోంది. గులాబీ జెండా కనుమ రుగవుతోంది. గోదావరి తీరం వెంట నదీ ప్రవాహంలా సాగిన గులాబీ పార్టీ ఉనికిని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగ ల్, ఖమ్మం జిల్లాల పరిధిలో 54 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 35 సీట్లను సొంతం చేసుకుంది. బీఆర్ఎస్ 12, బీజేపీ ఏడు స్థానాల్లో విజయం సాధించింది.

బీఆర్ఎస్ తరఫున గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. వారిలో పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకటరావు (భద్రాచలం), కడియం శ్రీహరి(స్టేషన్ ఘన్ పూర్), సంజయ్ (స్టేషన్ ఘన్ పూర్) ఉన్నారు. ప్రస్తుతం ఆ పార్టీతో ఉన్నది కేవలం 8 మంది

## సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ.. హకీంపేటలో భూసేకరణపై స్టే ఇచ్చిన హైకోర్టు



సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు భూసేకరణ చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

2 లో

## నకిలీ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి మోసాలు..
# 60 మంది అరెస్టు





2 లో

హైదరాబాద్: నకిలీ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి విదేశీయులను మోసగిస్తున్న ముఠాను సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. గుజరాత్‌కు చెందిన మనస్విని సహా 60 మందిని అరెస్టు చేశారు. కేసు వివరాలను పోలీసు అధికారులు వెల్లడించారు. వారి కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో 'ఎక్సిటో సొల్యూషన్స్' పేరిట మనస్విని కాల్ సెంటర్ ఏర్పాటు చేసింది. కైవాన్ పటేల్, ప్రతీక్, రాహుల్ అనే వ్యక్తులతో కలిసి దీన్ని నిర్వహిస్తోంది.

పలువురు ఈశాన్య రాష్ట్రాల వ్యక్తులను ఆమె టెలీకాలర్లుగా నియమించుకుంది. అమెరికన్లే ప్రధాన లక్ష్యంగా నిందితులు మోసాలకు పాల్పడుతున్నారు. వీరి నుంచి పోలీసులు 63 ల్యాప్‌టాప్‌లు, 52 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హ్యాక్ అయిన బ్యాంకు ఖాతాలు సరిచేస్తామంటూ వీరు మోసాలకు పాల్పడుతున్నారు. బ్యాంకు ఖాతా, డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు సేకరించి నగదు కాజేస్తున్నారు.

## ఆ రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను ఓడించాయి: మంత్రి పొన్నం



హైదరాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా, భారాస రెండూ కలిసే కాంగ్రెస్‌ను ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఫలితాలపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. "అభ్యర్థిని పెట్టకుండా భాజపాతో కలిసి భారాస కుమ్మక్కయ్యింది. కేటీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిద్దరు ఎవరికి ఓటేశారో చెప్పాలి. తక్కువ ఓట్లతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఈ ఓటమిపై సమీక్షించుకుంటాం"అని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించడానికి భాజపా, భారాస కలిసి పనిచేశాయన్నారు. పట్టభద్రులకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు.

## ప్రమాదం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ సర్కార్ నిజాలను దాచింది.. ఎస్-ఎల్‌బీసీ ప్రమాదంపై కేటీఆర్ సీరియస్



ఎఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.

## హకీంపేట ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై హైకోర్టులో పిటిషన్



హైదరాబాద్: హకీంపేటలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ నోటిఫికేషన్ న్ సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హకీంపేటకు చెందిన కుమ్మరి శివకుమార్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించడం లేదని పిటిషనర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ను రద్దు చేయాలని పిటిషన్ లో కోరారు. పరిహారం చెల్లించేంతవరకు నోటిఫికేషన్ పై స్టే విధించాలని తెలిపారు.

హకీంపేటలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణకు అప్పటి ప్రభుత్వం 2024 నవంబర్ 29న నోటిఫికేషన్ విడుదల చేసింది. హకీంపేట గ్రామంలో 351 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే హకీంపేటకు చెందిన కుమ్మరి శివకుమార్ భూసేకరణ ఆపాలని హైకోర్టులో పిటిషన వేశారు. పరిహారం చెల్లించే వరకు భూసేకరణ చేపట్టొద్దని పిటిషన్ వేశారు.

2 లో

## నానక్ రామ్ గూడలో హైడ్రా కమిషనర్ చెరువుల పరిశీలన..అక్రమార్కుల్లో గుబులు



2 లో

హైదరాబాద్ నగర పరిధిలోని చెరువుల పునరుద్ధరణకు హైడ్రా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం (మార్చి6) నానక్ రామ్ గూడ పరిధిలోని ఖాజాగూడ పెద్ద చెరువుతోపాటు, నెక్నాంపూర్ లోని ఇబ్రహీంబాగ్ చెరువును రంగనాథ్ పరిశీలించారు.

ఖాజాగూడ చెరువులోకి మురుగు నీరు చేరకుం డా కాల్వ డైవర్షన్ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.అయితే చెరువుల పరిశీలనకు హైడ్రా కమిషనర్ రావడంతో అక్రమార్కుల గుండెల్లో గుబులు మొదలైంది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 07 2025

# సంపాదకీయం

## డిజిటల్ విప్లవంతో వికసిత భారతం

మహారాష్ట్రలోని బారామతిలో, ఒక చిన్న రైతు కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగించి వ్యవసాయం రూపురేఖల్ని మార్చివేస్తున్నాడు. ఈ అసాధారణ ప్రయత్నం....మహారాష్ట్రలోని బారామతిలో, ఒక చిన్న రైతు కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగించి వ్యవసాయం రూపురేఖల్ని మార్చివేస్తున్నాడు. ఈ అసాధారణ ప్రయత్నం ఇపుడు మన కళ్ల ఎదుట రూపుకడుతున్నది. ఎరువుల వాడకం తగ్గిపోయింది. నీటిని సమర్థంగా వినియోగిస్తున్నారు. అలాగే అధిక దిగుబడీ సుసాధ్యం అయింది. ఇదంతా ఏఐ వల్లనే!భారతదేశంలో ఏఐ సృష్టిస్తున్న విప్లవంలో ఇది ఒక భాగం మాత్రమే. అధునాతన సాంకేతికతలు, ఆవిష్కరణలు ఇక ఎంతమాత్రం ప్రయోగశాలలకే పరిమితం కావు. సాధారణ పౌరుల జీవితాలను అవి సమూలంగా మార్చివేస్తున్నాయి. రేపటి రోజున జరగబోయే పెనుమార్పులకు బారామతి రైతు కథ ఒక సూక్ష్మరూపం%-% అంటే.. 2047 వికసిత భారత్ దిశగా మనం వేస్తున్న తొలి అడుగులు.డిజిటల్ గమ్యం దిశగా మన ప్రయాణం వేగవంతమవుతోంది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), ఏఐ, సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ తయారీపై ప్రధానంగా దృష్టిసారించిన భారత్ తన డిజిటల్ భవిష్యత్తును స్వయంగా రూపొందించుకుంటున్నది. దశాబ్దాలుగా సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న భారత్, ఇప్పుడు హార్డ్‌వేర్ తయారీలో కూడా పెద్ద అంగలు వేస్తూ ముందుకు సాగుతోంది.ప్రపంచ ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ పాత్రను బలోపేతం చేస్తూ ఐదు సెమీకండక్టర్ ప్లాంట్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. నేడు భారతదేశం ప్రధాన ఎగుమతుల్లో తొలి మూడూ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులే. అలాగే ఈ సంవత్సరం మరో అద్భుతం జరగబోతున్నది. మొట్టమొదటి 'మేక్ ఇన్ ఇండియా' చిప్‌ను మనం ఆవిష్కరించబోతున్నాం.ఏఐ రూపకల్పన: కంప్యూట్, డేటా, ఆవిష్కరణలు : సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ దన్నుగా, భారతదేశపు సాంకేతిక విప్లవాన్ని డీపీఐ ముందుకు తీసుకువెళుతోంది. భారత్ తనదైన ఏఐ సాంకేతికత వ్యవస్థ ద్వారా దానిని ప్రజాస్వామ్యీకరిస్తూ అందరికీ అందుబాటులోకి తెస్తోంది.ఈ విషయంలో 18,000లకు పైగా గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూలు) గల భారత కామన్ కంప్యూట్ సౌకర్యం కీలక మైలురాయిగా నిలుస్తుంది. గంటకు 100 రూపాయల కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉండడం ద్వారా, పరిశోధకులు, అంకురసంస్థలు, విద్యావేత్తలు, ఇతర సంబంధిత వ్యక్తులకు అత్యాధునిక పరిశోధనలను అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యమైన ప్రాథమిక నమూనాలు, అనువర్తనాలు సహా ఏఐ%-%ఆధారిత వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి జీపీయూలను సులభంగా వినియోగించేందుకు ఇది వీలు కల్పిస్తుంది.వైవిధ్యమైన, అధిక%-%నాణ్యమైన డేటాతో ఏఐ నమూనాలకు శిక్షణ ఇవ్వడానికి భారత్ పెద్ద ఎత్తున వ్యక్తిగతేతర అనామక డేటాసెట్‌లను రూపొందిస్తోంది. పక్షపాతాన్ని తగ్గిస్తూ, ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది, అలాగే ఇది ఏఐ వ్యవస్థలను మరింత విశ్వసనీయంగా, సమగ్రంగా అందరికీ చేరుస్తుంది. ఈ డేటాసెట్‌లు వ్యవసాయం, వాతావరణ అంచనాలు, ట్రాఫిక్ నిర్వహణ వంటి వివిధ రంగాల్లో ఏఐ%-%ఆధారిత పరిష్కారాలను రూపొందించేందుకు వీలు కల్పిస్తాయి.

భారత అవసరాలకు అనుగుణంగా లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్‌లు), సమస్యకు సంబంధితమైన నిర్దిష్ట ఏఐ పరిష్కారాల వంటి సొంత ప్రాథమిక నమూనాల అభివృద్ధిని భారత ప్రభుత్వం అందిస్తుంది. ఏఐ పరిశోధనను ప్రోత్సహించడం కోసం అనేక ఎక్సలెన్స్ కేంద్రాలు కూడా ఏర్పాటయ్యాయి.

డిజిటల్ ఆవిష్కరణల కోసం భారత డీపీఐ ఒక బ్లూప్రింట్ : డీపీఐ కోసం భారత్ తొలిసారిగా చేసిన కృషి ప్రపంచ డిజిటల్ రంగాన్ని గణనీయంగా మార్చివేసింది. కార్పొరేట్ లేదా ప్రభుత్వ నియంత్రిత నమూనాల మాదిరిగా కాకుండా, భారత్‌లోని అద్భుతంగా చేపట్టిన ప్రభుత్వ%-%ప్రైవేట్ విధానం ద్వారా ఆధార్, యూపీఐ, డిజీలాకర్ వంటి ప్లాట్‌ఫారమ్‌లను నిర్మించడానికి ప్రభుత్వ నిధులను ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్ రంగంలోని నిపుణులు డీపీఐ ఆధారంగా%-% వినియోగదారుల హితమైన, అప్లికేషన్ ఆధారిత పరిష్కారాలను రూపొందిస్తూ అద్భుతంగా ఆవిష్కరణలు చేస్తున్నారు. యూపీఐ, డిజీలాకర్ వంటి ఆర్థిక, పాలనాపరమైన వేదికలను అద్భుతమైన పరిష్కారాలతో ఏకీకృతం చేస్తున్నారు. ఈ నమూనా ఇప్పుడు ఏఐ శక్తితో మరింత బలోపేతం అవుతున్నది. జీ20 సదస్సులో భారత డీపీఐ విధానం పట్ల ప్రపంచం అంతా ఆసక్తి వ్యక్తం చేసింది. ఈ నమూనాను అనుసరించాలనే కోరికను వివిధ దేశాలు వ్యక్తం చేశాయి. భారత యూపీఐ చెల్లింపు వ్యవస్థకు జపాన్ పేటెంట్ మంజూరు చేసింది. దీనిని ఎంత వరకైనా విస్తరించడానికి అవకాశం ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనం.సంప్రదాయం, సాంకేతికతల సంగమంగా మహాకుంభ్: ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద సామాజిక వేడుకల్లో మొదటిది అయిన మహాకుంభ్ సజావుగా, విజయవంతంగా నిర్వహించడం కోసం భారత్ తన డీపీఐ, ఏఐ ఆధారిత నిర్వహణా విధానాన్ని ఉపయోగించుకుంది. ప్రయాగ్‌రాజ్‌లోని రైల్వే స్టేషన్లలో జనసమూహానికి ఇబ్బందులు లేకుండా చేయడానికి ఏఐ %-%ఆధారిత సాధనాలు రైల్వే ప్రయాణీకుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాయి.కుంభ్ సహాయక్ చాట్‌బాట్‌లో ఏకీకృతం చేసిన భాషిణి, అందరికీ వాయిస్%-%ఆధారంగా తప్పిపోయిన వారిని కనుగొనే అవకాశం లభించింది. రియల్%-%టైమ్ అనువాదం అలాగే బహుభాషా సహాయాన్ని అందించింది. భారతీయ రైల్వేలు, ఉత్తరప్రదేశ్ పోలీసులు సహా వివిధ విభాగాలు పరస్పర సహకారంతో సమస్యలకు త్వరిత పరిష్కారం కోసం కమ్యూనికేషన్‌ను క్రమబద్ధీకరించారు.డీపీఐని ఉపయోగించడం ద్వారా, మహాకుంభ్ సాంకేతికత ఆధారిత నిర్వహణలో ప్రపంచస్థాయి ప్రమాణాలను నిర్దేశించింది, దీనిని మరింత సమ్మిళితంగా, సమర్థంగా, సురక్షితంగా చేసింది.భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని రూపొందించడం : డిజిటల్ విప్లవానికి భారత శ్రామికశక్తి ప్రధాన కేంద్రంగా ఉంది. దేశంలో వారానికో కొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటవుతూ, ప్రపంచ పరిశోధన, అభివృద్ధి, సాంకేతిక అభివృద్ధికి ప్రధాన గమ్యస్థానంగా భారత్ స్థితిని బలోపేతం చేస్తుంది. అయితే, ఈ వృద్ధిని కొనసాగించడానికి విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో నిరంతర పెట్టుబడుల అవసరం ఎంతైనా ఉంది.

## జాదవ్‌పుర్ యూనివర్సిటీలో నిరసనలు.. రాష్ట్ర మంత్రిపై కేసు

కోల్‌కతాలోని జాదవ్‌పుర్ యూనివర్సిటీలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఓ విద్యార్థి ఫిర్యాదు మేరకు రాష్ట్ర మంత్రి బ్రత్య బసుపై కేసు నమోదైంది.

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని జాదవ్‌పుర్ యూనివర్సిటీలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఇటీవల నిరసనలు ఉద్రిక్తంగా మారడంతో ఇద్దరు విద్యార్థులు గాయపడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బ్రత్య బసుపై కేసు నమోదైంది. గాయపడిన విద్యార్థి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

విద్యార్థులను రక్షించడంలో యూనివర్సిటీ యాజమాన్యం విఫలమైందని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. మంత్రి బ్రత్య వెంటనే రాజీనామా చేయాలని.. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలంటూ డిమాండ్ చేశాయి. ఈ అంశంపై కొన్ని రోజులుగా విద్యార్థుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల మంత్రి కాన్వాయ్‌ను ఎస్ఎఫ్ఐకి చెందిన సీపీఐ(ఎం) విద్యార్థి సంఘం చుట్టుముట్టింది.

అదే సమయంలో కాన్వాయ్ ముందుకు కాస్త



ముందుకు కదలడంతో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. దీంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. మంత్రి ఉన్న వాహనం అద్దాలను ధ్వంసం చేశారు. పరిస్థితి అదుపు చేసేందుకు పోలీసు సిబ్బంది ఎంతో శ్రమించారు. బ్రత్యకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు వెంటనే ఆయనను అక్కడి నుంచి ఆస్పత్రికి తరలించారు. తాజాగా గాయపడిన విద్యార్థి ఒకరు మంత్రిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రితో పాటు కాన్వాయ్ డ్రైవర్, టీఎంసీ నేత ఓం ప్రకాశ్ మిశ్రా, ఒక ప్రొఫెసర్‌పై కేసు నమోదైంది.

## ఛత్తీస్‌గఢ్‌లో అంతుపట్టని వ్యాధి..? ఒకే నెలలో 13 మరణాలు

గుర్తుతెలియని వ్యాధితో ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని ఓ గ్రామంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారంటూ వస్తోన్న వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. ఒక నెలలోనే ఆ మరణాలు సంభవించినట్లు వాటి సారాంశం. ఈ వార్త తెలియగానే వైద్యవిభాగం అప్రమత్తమైంది. ప్రభావిత గ్రామం ధనికోర్తాలో వైద్యసేవలు అందిస్తోంది. బాధితుల్లో ఛాతినొప్పి, విడవకుండా దగ్గు వంటి లక్షణాలు కనిపించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఆ గ్రామంలో దాదాపు ప్రతి ఇంటిలోని వ్యక్తులకు ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నట్లు వెల్లడించాయి .

ఈ మిస్టరీ వ్యాధి వార్తలపై సుక్మా ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కపిల్ దేవ్ కశ్యప్ మీడియాతో మాట్లాడారు. కొద్దిరోజులుగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. "వారిలో ముగ్గురు వృద్ధాప్య సమస్యలతో చనిపోయారు. మిగతా ఇద్దరి మృతికి



గల కారణాలను పరిశీలిస్తున్నాం" అని చెప్పారు. ఇప్పటివరకు గుర్తించిన దాని ప్రకారం.. వాతావరణంలో మార్పులు, మహువా పంట సేకరణ కారణాలు కావొచ్చని చెప్పారు. ఈ పంట సేకరణ నిమిత్తం గ్రామస్తులు రోజంతా అటవీ ప్రాంతంలోనే ఉంటారు. దాంతో వారు డీహైడ్రేషన్‌కు గురై, అనారోగ్యానికి పాలవుతున్నారని తెలిపారు.

## 'ఉత్తరం' ఉత్తదేనా?..

### ఐదు జిల్లాల్లో కారు తకరారు

మొదటిపేజీ తరువాయి




ఎంపీ ఎన్నికల్లో ఏడు స్థానాల్లో బీఆర్ఎస్ పోటీ చేసి ఒక్కటీ గెలుచుకోలేక పోయింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ స్థానాలను బీజేపీ గెలుచుకుంది. పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ లోక్ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ తర్వాత క్రమంగా గులాబీ పార్టీ చతికిల పడిపోయింది. ఇటీవల నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ సెగ్మెంట్ పరిధిలోని గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులను బరిలోకి దించలేదు.

ఈ రెండు ఎన్నికల్లో ఓటమి చెందడంతో పోటీ చేసి ఓడిపోవడం ఎందుకని భావించే అభ్యర్థులను నిలుపలేదనే టాక్ ఉంది. ఇక్కడి నుంచి బీజేపీ నుంచి బరిలోకి దిగిన అంజిరెడ్డి, మల్క కొమురయ్య విజయం సాధించారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ బీఆర్ఎస్ టికెట్ కోసం ప్రయత్నించినా ఇవ్వలేదు. దీంతో ఆయన ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

### ఉత్థాన పతనం

తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ కు అండగా నిలిచిన ఉత్తర తెలంగాణ క్రమంగా ఆ పార్టీకి దూరమరవుతోంది. ఏకగ్రీవాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటిన ఇందూరు దూరమైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 9 ఎమ్మెల్యే స్థానాలకు గాను కేవలం రెండింటినే గెలుచుకుంది. అందులోనూ బాన్సువాడ నుంచి విజయం సాధించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీకి దూరమయ్యారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల, కరీంనగర్, కోరుట్ల, హుజూరాబాద్, జగిత్యాల లలో బీఆర్ఎస్ గెలిచింది. ఇందులో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పార్టీకి దూరమయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్ ఘన పూర్ నుంచి కడియం శ్రీహరి, జనగామ నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. వీరిలో పల్లా ఒక్కరే పార్టీలో మిగిలారు.

ఖమ్మం జిల్లాలో గెలిచిన ఒకే ఒక్క స్థానం భద్రాచలం. ఇక్కడి నుంచి గెలిచిన తెల్లం వెంకటరావు పార్టీకి దూరమయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్, బోథ్ స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచింది. దీంతో ఐదు జిల్లాల్లో బీఆర్ఎస్ కు మిగిలింది కేవలం 8 మంది ఎమ్మెల్యేలే కావడం గమనార్హం.

### సోషల్ మీడియా పులేనా?

పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం సోషల్ మీడియా పులిగా మారిపోయింది. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నికలు వస్తే సత్తా చాటుతామంటున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాటలు నిజం కాబోవని ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తేలిపోయిందనే విశ్లేషణలు మొదలయ్యాయి. బీజేపీ గెలుపుపై కాంగ్రెస్ స్పందన మరోలా ఉంది. బీఆర్ఎస్ లోపాయికారీ సహకారం వల్లనే బీజేపీ రెండు స్థానాలను గెలుచుకుందని, పార్ల మెంటు ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాన్నే ఇక్కడా అమలు చేస్తోందని కాంగ్రెస్ అంటోంది.

### బీజేపీ వర్సెస్ కాంగ్రెస్సేనా?

రాబోయే ఎన్నికలన్నీ బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ గానే ఉండబోతున్నాయనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి పలు మార్లు ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ లేదని చెప్పారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి కూడా బీఆర్ఎస్ పార్టీయే లేదని కుండబద్దలు కొట్టారు.

భవిష్యత్తులో ఉత్తర తెలంగాణ ఊపిరందిస్తేనే బీఆర్ఎస్ ఉనికి ఉంటుందనే వాదన కూడా ఉంది. కానీ పరిస్థితులు పూర్తిగా మారిపోతున్నాయి. ఉద్యమాల ఖిల్లా క్రమంగా కాషాయ జెండా వైపు ఒదిగిపోతుండటం గులాబీ శ్రేణులను కలవర పెడుతోంది.

## తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీలకు ప్రధాని మోదీ విషెస్

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు చెందిన మల్క కొమరయ్య, అంజిరెడ్డికి అభినందనలు చెప్పారు. భాజపాకు మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పని చేస్తున్న తమ కార్యకర్తలను చూసి గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఏపీలో గెలిచిన ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలుపుతూ 'ఎక్స్'లో సీఎం చంద్రబాబు పెట్టిన పోస్ట్‌ను మోదీ రీపోస్ట్ చేశారు. కేంద్రం, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు.

ప్రధాని మోదీకి ఏపీలోని ఎన్డీయే పక్షాల తరఫున సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మోదీ నేతృత్వంలో దేశంలో, రాష్ట్రంలో మరిన్ని విజయాలు దక్కుతాయని చెప్పారు. ఎన్డీయే పాలనలో అన్ని వర్గాల ప్రజల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని ఆశించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ.. హాకీంపేటలో భూసేకరణపై స్టే ఇచ్చిన హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట, లగచర్ల, పోలెపల్లి, రోటిబండతండా, పులిచర్లకుంటతండా పరిధిలో సుమారు 1358.37 ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత ఏడాది ఆగస్టులో భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి అల్లుడు కంపెనీ కోసం భూసేకరణ అంటూ ఆరోపణలు రావడం, లగచర్ల రైతుల పోరాటం నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. ఈ క్రమంలోనే మళ్లీ ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట హకీంపేటలో భూసేకరణ చేయడానికి సిద్ధమైంది. దీంతో పలువురు రైతులు భూసేకరణకు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. భూసేకరణ ప్రక్రియకు స్టే విధిస్తూ తీర్పు వెలువరించింది. తదుపరి విచారణను వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది.

## నానక్ రామ్ గూడలో హైడ్రా కమిషనర్ చెరువుల పరిశీలన..అక్రమార్కుల్లో గుబులు

మొదటిపేజీ తరువాయి

మరోవైపు నెక్నాంపూర్ లోని ఇబ్రహీంబాగ్ చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్.. చెరువు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని దత్తత తీసుకున్న సంస్థను కోరారు.

హైదరాబాద్ నగరంలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువులు ఆక్రమణకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులు పూర్తయితే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. చెరువుల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు సీఎస్ ఆర్ నిధులు అందించాలని కోరారు.

## హాకీంపేట ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై హైకోర్టులో పిటిషన్

మొదటిపేజీ తరువాయి

పిటిషన్ పై విచారణ చేపట్టిన జస్టిస్ జే. శ్రీనివాస రావు హకీంపేట భూసేకరణపై స్టే విధించారు. –ఈ మేరకు రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి, వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, టీఎస్ఐఐసీ ఎండీకి నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణ ఏప్రిల్ 7 తేదీకి వాయిదా వేశారు.

## న్యూటన్ కంటే ముందే వేదాల్లో గ్రావిటీ: రాజస్థాన్ గవర్నర్ ఆసక్తికర వ్యాఖ్యలు

జైపుర్: రాజస్థాన్ గవర్నర్ హరిబాపు బాగ్డే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 1687లో గురుత్వాకర్షణ సిద్ధాంతం న్యూటన్ గుర్తించడానికి చాలా పూర్వమే మన వేదాల్లో దాని గురించి ప్రస్తావన ఉందని అన్నారు జైపుర్‌లోని ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో బాగ్డే ఈవిధంగా వ్యాఖ్యానించారు.

"పురాతన కాలం నుంచి భారత్ విజ్ఞాన కేంద్రంగా ఉంది. నలంద యూనివర్సిటీ వంటి విద్యా సంస్థలకు దేశవిదేశాల నుంచి విద్యార్థులు వచ్చేవారు. డెసిమల్ వ్యవస్థను భారతే ప్రపంచానికి అందించింది. గురుత్వాకర్షణ సిద్ధాంతం గురించి న్యూటన్ చాలా ఆలస్యంగా చెప్పారు. అంతకంటే చాలా పూర్వమే మన వేదాల్లో గ్రావిటీని ప్రస్తావించారు. విద్యుత్, విమానాలు ఇలా చాలా అంశాలు మన చరిత్ర పుస్తకాలు, రుగ్వేదంలో పేర్కొన్నారు" అని గవర్నర్ తెలిపారు.

అయితే, మన జ్ఞానాన్ని అణచివేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయన్నారు. భారత పురాతన విజ్ఞానాన్ని చెరిపేసేందుకు కొంతమంది కుట్రలు చేశారని, 1190ల్లో నలంద లైబ్రరీ దహనమే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. నేర్చుకోవడానికి షార్ట్‌కట్స్ ఉండవని, మేధో సామర్థ్యాన్ని పెంచుకునేందుకు నిరంతరం పుస్తక పఠనం చేయాలని సూచించారు.

## మనవరాలి చిట్‌చాట్.. బామ్మ ఖాతా ఖాళీ



టీనేజర్లు సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో స్నేహం చేస్తే మోసాల ఉచ్చులో ఎలా చిక్కుకొంటారో తెలిపే ఉదంతమిది. హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఒక యువకుడితో సోషల్ మీడియాలో చేసిన స్నేహం ఆమె కుటుంబ ఖాతా నుంచి రూ.80 లక్షలు ఖాళీ చేసింది. ఆ కేటుగాడు విద్యార్థిని ఫొటోలను మార్ఫింగు చేసి అశ్లీలంగా మార్చాడు. వాటిని చూపించి డబ్బులు ఇవ్వకపోతే అప్‌లోడ్ చేస్తానని బెదిరించడంతో ఆమె తన నానమ్మ ఖాతా నుంచి రహస్యంగా నెట్ బ్యాంకింగు ద్వారా దాదాపు రూ.80 లక్షలు పంపింది. చివరకు ఈ విషయం ఇంట్లో తెలియడంతో పోలీసులను ఆశ్రయించారు. కీలక నిందితుడైన నవీన్‌కుమార్ (28) తోపాటు మొత్తం ఆరుగురిని అరెస్టు చేసి.. రూ.36 లక్షల నగదు రికవరీ చేశారు.

# మైనింగ్ రంగంలో మహిళా సాధికారత

– సముచిత ప్రాధాన్యం, నాయకత్వానికి పెద్దపీట

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా మైనింగ్ రంగంలో మహిళల పాత్ర అనే కార్యక్రమాన్ని సీఐఎల్ సహకారంతో గనుల మంత్రిత్వ శాఖ విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, ఆ శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే, తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి పాల్గొన్నారు. మైనింగ్ పరిశ్రమల్లో మహిళలు కీలక పాత్ర పోషించేలా చూసే విషయంలో తమ నిబద్ధతను వారు వ్యక్తం చేశారు.జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గనుల తవ్వకం రంగంలో సాధికారత,పురోగతికి ప్రతీకగా జ్యోతి ప్రజ్వలన చేయాల్సిందిగా కార్యక్రమానికి హాజరైన మహిళలను మంత్రులు ఆహ్వానించారు. అనంతరం మైనింగ్ రంగానికి విశేష సేవలందించిన 46 మంది నిపుణులను కేంద్ర మంత్రులు, తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సన్మానించారు. ఈ రంగంలో అడ్డంకులను అధిగమించి, పరిశ్రమలను పురోగతిలో నడిపించినందుకు ఐబీఎం, టాటా, జీఎస్ఐ, అదానీ, వేదాంత వంటి ప్రముఖ సంస్థలతో పాటు 10కి పైగా ప్రైవేటు కంపెనీలు, ఎన్‌జీఓలు, పలు పీఎస్‌యూలకు చెందిన మహిళలను ఈ సందర్భంగా గౌరవించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన మైనింగ్ విభాగాల మహిళా అధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది గనుల తవ్వకం రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి చేస్తున్న సహకార చర్యలను ప్రతిబింబిస్తోంది.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మైనింగ్ రంగంలో మహిళల ప్రాముఖ్యత



గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఈ రంగంలో మహిళల విలువైన సహకారాలను గుర్తిస్తున్నట్లు తెలిపిన ఆయన పురుషాధిక్య పరిశ్రమలో సమాన అవకాశాలను సృష్టించడానికి మరిన్ని చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. లింగ వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి, మైనింగ్‌లో మహిళా నిపుణులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సతీష్ చంద్ర దూబే వివరించారు. గనుల తవ్వకం సహా అన్ని రంగాల్లో మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తెలిపారు.

మైనింగ్ రంగంలో మహిళా సాధికారత: నిపుణుల చర్చ ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలోని అన్ని విభాగాలకు చెందిన నిపుణులతో రెండు బృంద చర్చలను కూడా నిర్వహించారు. మైనింగ్ రంగంలో మహిళా సాధికారతకు సంబంధించిన సవాళ్లు, వ్యూహాలపై తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు.నిపుణుల చర్చ : మైనింగ్ లో సమ్మిళితత్వంపై మహిళల దృక్పథం సవాళ్లు, ముందుకు తీసుకెళ్లే మార్గాలు మైనింగ్ రంగంలో మహిళలు ఎదుర్కొంటున్నఅవరోధాలతోపాటు సమ్మిళితత్వాన్ని ఏ విధంగా ప్రోత్సహించవచ్చన్న అంశాలపై ఇందులో చర్చించారు. ఈ




చర్చకు అనుసంధానకర్తగా జేఎస్, ఎఫ్ఏ శ్రీ నిరుపమ్ కొట్రు వ్యవహరించారు. మైనింగ్ రంగంలో మహిళల క్రియాశీల భాగస్వామ్యం, వారి నేతృత్వానికి అవకాశం కల్పించేలా నిర్మాణాత్మక, సాంస్కృతిక మార్పుల ఆవశ్యకత దిశగా ఆయన చర్చను ముందుకు నడిపారు. చర్చలో పాల్గొన్న నిపుణులు తమ వ్యక్తిగత ప్రస్థానానికి సంబంధించి ముఖ్యమైన అంశాలనువివరించడంతోపాటు.మరింత సమగ్రమైన, సహాయక వాతావరణాన్ని సృష్టించేందుకు ఆచరణాత్మక పరిష్కారాలను సూచించారు.

నిపుణుల చర్చ %××%: గని రంగంలో మహిళా సాధికారత సమ్మిళితత్వం, ఆవశ్యకత, మార్గం, కొనసాగింపు మహిళలను సాధికారులను చేయడంతోపాటు మైనింగ్ రంగాన్ని మరింత సమ్మిళితం చేయడానికి అవసరమైన చర్యలపై నిపుణులతో కూడిన రెండో బృందం ప్రధానంగా దృష్టి సారించింది. ఈ చర్చకు అనుసంధానకర్తగా జేఎస్ (ఎఫ్ఎంఎన్) శ్రీమతి ఫరీదా ఎం. నాయక్ వ్యవహరించారు. లింగపరమైన అవరోధాలను బద్దలు కొట్టడానికి, ఈ రంగంలో మహిళలకు సమాన అవకాశాలు లభించేలా చేయడానికి అవసరమైన మార్గాలను ఇందులో చర్చించారు. ఎప్పటికప్పుడు మహిళలకు సమాన అవకాశాలను అందించి ఈ రంగంలో వారు ముందుకు నడిచేలా చేయడంలో మార్గదర్శకత్వం, నాయకత్వం, విధానపరమైన కార్యక్రమాల ప్రాధాన్యాన్ని నిపుణులు చర్చించారు. ఈ రంగంలో మహిళలు ప్రాతినిధ్యం



వహించడం మాత్రమే కాకుండా, సాధికారతను కూడా సాధించి ఉన్నతంగా ఎదగడం కోసం సమష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఈ రెండు చర్చల్లోనూ నిపుణులు స్పష్టం చేశారు. మార్గనిర్దేశాన్ని, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం నుంచి సహాయక విధానాలను అమలు చేయడం వరకు.. మైనింగ్ రంగంలో మహిళలకు సమానావకాశాలను కల్పించడంలో ఉమ్మడి నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.

మైనింగ్ రంగంలో నారీ శక్తి అస్తిత్వం పెరుగుతోందనడానికి వారి విజయాలే నిదర్శనం. భవిష్యత్తు తరాల్లో స్ఫూర్తిని నింపి ముందుకు నడిచేలా అవి ప్రోత్సాహాన్నిస్తాయి. అవకాశాలను కల్పించి, మైనింగ్ రంగంలో మహిళలకు వారి అభ్యున్నతికి, విజయాలకు భరోసానివ్వడంలో ప్రభుత్వ, పరిశ్రమల కృతనిశ్చయాన్ని ఈ కార్యక్రమంపునరుద్ఘాటించింది. సాధికారత, సమ్మిళితత్వం, నాయకత్వాల ప్రాధాన్యాన్ని ప్రముఖంగా పేర్కొనడం ద్వారా మైనింగ్ పరిశ్రమ నిరంతర పురోగతి, విజయాల్లో మహిళల పాత్ర అత్యావశ్యకమని ఈ చర్చలు ప్రభావవంతంగా చాటాయి.

# మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక:



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేయడం జరిగింది. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షునిగా మోతుకూరి శ్రీనివాస్ (సాక్షి) ఉపాధ్యక్షులుగా జబ్బర్ ఖాన్ (ఆంధ్రప్రభ) బొల్లవరం విజయానందరావు (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా కొడారి మల్లేష్ యాదవ్ (విజయ క్రాంతి) సహాయ కార్యదర్శులు గా మాదరబోయిన కిషన్ (దిశ) మాటేటి కుమార్ (జనం సాక్షి) కోశాధికారిగా గడిపెల్లి అజయ్ (సర్కార్) కార్యవర్గ సభ్యులుగా మత్స్య శివప్రసాద్ (ఈనాడు రూరల్) గువ్వల రమేష్ (వార్త రూరల్) వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (మనం) శ్రీనివాస్ గౌడ్ (సూర్య వెలుగు) కాటా వినయ్ గౌడ్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, సామాజిక స్పృహతో ఇజాలు లేని నిజాలకు ప్రాధాన్యం ఇస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతుందని అన్నారు. సభ్యుల కు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ముందుండి పనిచేస్తుందని అన్నారు. మంథని డివిజన్ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు అనధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.

# మైత్రీ బంధాన్నీ వీడనాడాలి

**మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి**

ప్రపంచ దేశాలన్నింటికి ప్రమాదకరంగా మారుతున్న అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధానాలను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఖండించడంతో పాటు ఆ దేశంతో మైత్రీ బంధాన్నీ వీడాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేశారు. సాఫ్ట్ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిది తానే అని చెప్పుకునే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమెరికా ప్రభుత్వం అక్రమ వలసదారుల పేరుతో టెకీల పట్ల అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్న తీరుపై కనీసం మాట్లాకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వానికి ఆక్సిజన్ అందిస్తున్న చంద్రబాబునాయుడు ప్రధానమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. హైదరాబాద్ సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్ గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాల నాగేశ్వరావులతో కలిసి నారాయణ మీడియాతో మాట్లాడారు.అమెరికాదేశానికి ఉన్న ధన, సైనిక బలాన్ని అడ్డంపెట్టుకుని ట్రంప్ బ్లాక్ రాజకీయాలకు పాల్పడుతూ ప్రపంచ దేశాలను తన గుప్పెట్లో పెట్టుకునేందుకు యత్నిస్తున్నారని డాక్టర్ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే వివిధ దేశాలపై ఆంక్షాలను విధిస్తూ అక్కడి ప్రజా ప్రభుత్వాలను కూలదోస్తూ సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. భారత దేశం పట్ల సైతం ట్రంప్ నిరకుంశంగా వ్యవహరిస్తుతున్న తరుణంలో భారత ప్రధానమంత్రి మోదీ దేశ ప్రతిష్టను పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు.

అక్రమ వలసల పేరుతో అమెరికా దారుణం : నారాయణ




ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత అక్రమ వలసదారుల పేరుతో అక్కడ ఉన్న భారత ప్రజల పట్ల దారుణంగా వ్యవహరించడం తీవ్ర అభ్యంతకరమని డాక్టర్ నారాయణ అన్నారు. అమెరికాకు ఉపాధి కోసం వెళ్లి అక్కడ ఏళ్ల తరబడి నివసిస్తున్న యువత పట్ల ట్రంప్ వ్యవహారిస్తున్న తీరుతో వారు పూర్తిగా నిరాశ నిస్పృహాలకు గురువుతున్నారని తెలిపారు. ఆ దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తించి కనీసం నెల రోజులు వారికి సమయం ఇచ్చి దేశం విడిచి పోయేలా చర్యలు తీసుకోవాలే తప్ప జంతువుల మాదిరిగా వేటడుతూ సంకెళు వేసి సైనిక విమనాల్లో తీసుకువచ్చి వదలడమేమిటని ప్రశ్నించారు. దేశ ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చిన తర్వాత రోజు నుంచే అక్రమ వలసల పేరుతో అమెరికా వీరి పట్ల కృరంగా వ్యవరిస్తూ ఇక్కడ వదిలివెళ్లడం దుర్మార్గమని నారాయణ పేర్కొన్నారు. భాతర పౌరుల పట్ల ఇంత జరుగుతున్నా ప్రధాని మాత్రం ఆ దేశంతో సేహ్న సంబంధాలు కొనసాగించేందుకు తహతహలాడుతున్నారని డాక్టర్ నారాయణ విమర్శించారు.

# దళిత అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.

## రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిది**

దళితుల అభ్యున్నతికి సబ్ ప్లాన్ తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, విద్య, సామాజిక వికాసంతోపాటు, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్ ) రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో కే యేసు రత్నం అధ్యక్షతన పెరిగిన జనాభా కనుగుణంగా బడ్జెట్ పెంచాలని రౌండ్ టేబుల్ సమావేశం రాజ్ బహదూర్ గౌర్ హాల్, హిమాయత్ నగర్ జరిగింది. అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, సంక్షేమం పేరిట గడిచిన ఏడు దశాబ్దాలుగా అనేక పథకాలు ప్రవేశపెట్టి, ఎంతో గొప్పగా అమలు చేస్తున్నట్లు చెప్పినప్పటికీ ఈ వర్గాల్లో వెనుకబాటుతనం, పేదరికం మాత్రం పోలేదు. ఇప్పటికీ సమాజంలో అత్యంత పేదరికం అనుభవించే వారు దళితులే లనే విషయం నిర్వివాదాంశం. రిజర్వేషన్లు, ప్రత్యేక చట్టాలు, ప్రత్యేక నిధులు, సబ్ ప్లాన్లు తదితర




సదుపాయాలు, సౌకర్యాలు కల్పించామని చెబుతున్నప్పటికీ, వారి బతుకుల్లో మౌలికమైన మార్పు రావడం లేదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల విద్య, సామాజిక వికాసంతోపాటు, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి, అమలు చేయాలి.సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన ఎస్సీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ఎన్నికల వాగ్దానమైన చేవెళ్ల డిక్లేషన్ అమలు చేయుటకు ఈ బడ్జెట్లో తగిన నిధులను కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సామాజికంగా ఇంకా వెనుకబడి ఉన్న దళితుల.ఉన్న దళిత అభివృద్ధి కొరకు ప్రత్యేక బడ్జెట్ను రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధర్మేంద్ర. మాట్లాడుతూ దళిత సామాజిక వర్గం 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో విద్యా ,ఉపాధి అవకాశాలలో వెనక బాటు తనాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయడం మూలంగా దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే సహదేవ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే వెంకటస్వామి, జేరుపోతుల కుమారస్వామి, రాష్ట్ర కోశాధికారియ రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు డి రాములు, చెట్టుకింద శ్రీనివాస్,కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో పోలీస్ ఆక్ట్

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

– గురువారం, మార్చ్ 06
– జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
– జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్




జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని మార్చి 1వ తేది నుండి 31 వరకు, నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.


# బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

**- భారతీయ జనతా పార్టీ బలాన్ని, ప్రజాదరణను మరోసారి స్పష్టంగా చాటింది-**



**కరపత్రం గజ్వేల్ మార్చి 06,**
తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ రెండింటిని కైవసం చేసుకున్న సందర్భంగా గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో గురువారం బీజేపీ గజ్వేల్ పట్టణ, మండల శాఖ అధ్వర్యంలో బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలాన్ని, ప్రజాదరణను మరోసారి స్పష్టంగా చాటింది. ఈ విజయాన్ని అందించిన తెలంగాణ మేధావులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులందరికీ, ఈ విజయం కోసం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడం, ఇదే నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలవడం గర్వకారణం. ఈ విజయాన్ని సాధించేందుకు పాటుపడిన మేధావులకు, పట్టభద్రులకు, పార్టీ కార్యకర్తలందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నాం రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా.. మేధావులు మొదలుకుని అన్ని వర్గాలు, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారు. తెలంగాణలో బీజేపీ ఓ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందనడానికి ఈ విజయం ఒక నిదర్శనం. రాష్ట్రంలో అధికారపార్టీ, ప్రతిపక్ష పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా, తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల బీజేపీ గెలవడం, మరోచోట ఉపాధ్యాయ సంఘం విజయం సాధించడం.. ప్రభుత్వం పట్ల పెరుగుతున్న అసహనానికి, బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఓ ఉదాహరణ కాంగ్రెస్ పార్టీ 14 నెలల కుతంత్ర పాలనను తిరస్కరించిన తెలంగాణ పట్టభద్రులు..బీ.ఆర్.ఎస్ ప్రాక్సీ కాండిడేట్ నూ తిప్పికొట్టిన విద్యావంతులు అని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సాయి బాబా, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, మనోహరబాద్ మండల బిజెపి అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, గజ్వేల్ సీనియర్ నాయకులు నాయిని సందీప్ కుమార్, మాడ్గురి నరసింహ ముదిరాజ్, మైస విజయ్, దువ్వల రాజు, నరేంద్ర చారి, వడ్డేపల్లి ప్రసాద్, తలారి రాజు, దుబ్బకుంట భక్తమాల, వ్యాసభట్టు వేణుగోపాల్, సంగేపు అనిల్, లక్ష్మణ్, సురేష్, ఎల్ల మధు, దుద్దెడ గణేష్, రాజేశ్వర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు



**-త్రిశక్తి క్షేత్రంలో...డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ప్రత్యేక పూజలు -**

**కరపత్రం గజ్వేల్ మార్చి 05,**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో గురువారం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు వైభవంగా నిర్వహించగా, డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ దేవతల విగ్రహాల ప్రతిష్టతో గ్రామాల్లో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా భగవాన్ నామస్మరణతో మానసిక ప్రశాంతత దక్కుతుందని, తద్వారా ముక్తికి మార్గం లభిస్తుందని అన్నారు. గ్రామ దేవతల చల్లని చూపుతో ప్రజలు పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఏటా దేవీ దేవతలను సంతృప్తిపరిచేందుకు పండగ, ఉత్సవాలు నిర్వహించి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. కాగా మొదటగా వేద పండితులు రాజశేఖర శర్మ నేతృత్వంలో శ్రీ మహంకాళమ్మ, శ్రీ పెద్దమ్మ, శ్రీ నల్ల పోచమ్మ విగ్రహాలను ప్రతిష్టించడంతోపాటు ప్రాణ ప్రతిష్ట, నేత్రోన్మిలనం, మహా నైవేద్యం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో నాయకులు వూడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, సత్యం, ప్రభాకర్, రాజలింగం, రమేష్ గౌడ్, రాములు గౌడ్, కన్నా యాదవ్ ముదిరాజ్ సంఘం నేతలు పాల్గొన్నారు.

# ఆర్వీఎం హాస్పిటల్ లో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కణతి తొలగింపు

**- ఆరోగ్యశ్రీ ద్వారా(ఉచితంగా) క్లిష్టమైన ఆపరేషన్ చేసి రోగికి ఉపశమనం కలిగించిన ఆర్వీఎం వైద్యబృందం...**



**కరపత్రం ములుగు మార్చి 06,**
ఆర్వీఎం హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ తో బాధపడుతున్న ఓ రోగికి శాస్త్ర చికిత్స చేసి కనతిని తొలగించారు. ఈ సందర్భంగా ఆర్వీఎం హాస్పిటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో హాస్పిటల్ సూపరిండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ.తమ హాస్పటల్లో ఇప్పటికే అనేక రకాల చికిత్సలు నిర్వహిస్తున్నామని, ఈ క్రమంలోనే గత ఎనిమిది నెలల క్రితం క్యాన్సర్ చికిత్సను సైతం ప్రారంభించామని అన్నారు. ఆంకాలజీ శస్త్ర చికిత్సలు, రేడియేషన్ థెరపి, కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇందులో భాగంగానే హనుమకొండ జిల్లా నడికుడ మండలం, రామకృష్ణాపుర గ్రామానికి చెందిన ఎరుకల సాంబయ్య(65) కడుపు నొప్పితో బాధపడుతూ నగరంలోని ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స చేయించుకునే ప్రయత్నం చేసి చివరకు ఆర్వీఎం హాస్పిటల్ కి వచ్చారని అన్నారు. అయితే వారికి ప్యాంక్రియాటిస్ క్యాన్సర్ తో కూడిన ఒక భారీ కణీతిని గుర్తించడం జరిగిందని అన్నరు. దీంతో మా వైద్యుల బృందమైన జనరల్ సర్జన్ టి శ్రీనివాస్, సర్జికల్ ఆంకాలజిస్ట్ ఎం ఎస్ ఎస్ కీర్తి, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ సుబ్రహ్మణ్యేశ్వర బాబు, అనేస్తీసియ వైద్యుడు వంశీ కిరణ్ లు కలసి10 గంటల పాటు శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందని సాంబయ్య కడుపులోని క్యాన్సర్ కణితిని విజయవంతంగా తొలగించి ఆర్వీఎం హాస్పిటల్ శస్త్ర చికిత్సలో మరో మైలురాయిని సాధించామని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఇంతటి అరుదైన చికిత్సను పూర్తి చేయడం ఇలాంటి రోగులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర బాబు మాట్లాడుతూ కడుపు లోపల చేసే అరుదైన అ శస్త్ర చికిత్సలో సాంబయ్యకు చేసింది విశేషమైనదని అన్నారు. ఆర్వియం లో అన్ని రకాల పరికరాలతో పాటు ఉత్తమైన వైద్య బృందం, నర్సింగ్ కేర్ వల్లే నీ చికిత్స విజయవంతంగా పూర్తయి రోగి పూర్తి ఆరోగ్యంతో 12 రోజులలోనే డిస్చార్జ్ అవ్వడం జరుగుతున్నదని అన్నరు. రోగి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సాంబయ్యను నగరంలోని రెండు ప్రముఖ హాస్పిటల్స్ కి చికిత్స కోసం తీసుకువెళ్లామని, రూ. 8 నుంచి 10 లక్షలు ఖర్చు అవుతుందని అన్నారు అని నిరుపేదలమైన తాము అంతటి ఖరీదైన చికిత్స చేసుకోలేమని వాపోతున్న తరుణంలో ఆర్ వి ఎం హాస్పిటల్స్ గురించి తెలుసుకొని ఇక్కడికి వచ్చామని అన్నారు. ఇక్కడి వైద్య బృందం రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ ద్వారా ఇంతటి కఠినమైన శస్త్ర చికిత్స ను విజయవంతంగా పూర్తి చేసి సాంబయ్యకు పునర్జన్మను ప్రసాదించారని అన్నారు. తమ కుటుంబం అంతా ఆర్వీఎం హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య బృందానికి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

# "దొంగతనం కేసులో నిందితుని కి సంవత్సరం జైలు శిక్ష



**కరపత్రం వర్గల్ మార్చి 06,**
దొంగతనం కేసులో నిందితుడికి సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు వివరాల ప్రకారం గత అక్టోబర్ నెలలో అనంతగిరిపల్లి గ్రామం లో దొంగతనం కేసులో పోయినమైన సుధాకర్ ఏ సురేష్ గౌరారం పోలీస్ స్టేషన్లో (30) అక్టోబర్ నెలలో అరెస్టు చేసి రిమాండ్ పంపించగ ఇట్టి కేసులో పరిశోదనపూర్తి చేసి కోర్టు లో చార్జ్ షీట్ వేయడం జరిగింది. ఆ రోజు నుండి ఈ రోజు వరకు కేసు విచారణ కొనసాగింది. గురువారం నిందితుడు పై కేసు రుజువైనందున గజ్వేల్ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బి. ప్రియాంక ముద్దాయికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ" 1000/- జరిమానా విధించారు ఇట్టి కేసులో త్వరగా నిందితుని కి శిక్ష పడేలా చేసిన పి. పి విజయ సుద , గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి కోర్టు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ ని పై అధికారులు అబినందించడం జరిగింది.

# పైసలు పంచిన కాంగ్రెస్ గెల్వలే


**- బీజేపీకి పెరుగుతోన్న మద్దతు**
**- అభివృద్ధికే పట్టం గట్టిన ప్రజలు**
**- ఎమ్మెల్సీల గెలుపుతో బీజేపీ నేతల సంబరాలు**
**- రాబోయేది బీజేపీ రాజ్యమే..**
**- మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్**



**కరపత్రం గన్నేరువరం**
కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు మార్పుకు సంకేతమని, రాబోయేది బీజేపీ రాజ్యమేనని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు. గురువారం బీజేపీ అభ్యర్థుల గెలుపుపై మండల కేంద్రంలో నికేష్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదన్నారు. ప్రభుత్వం పై ఉన్న ప్రజావ్యతిరేకతతోనే బీజేపీకి మద్దతిచ్చారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డబ్బులతో ఓటర్లను ప్రలోభ పెట్టినా, ఓటుకు రూ. 5వేలు పంచినా జనం నమ్మలేదని, దేశం కోసం ధర్మం కోసం పనిచేసినా బీజేపీ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని జనం మరోసారి రుజువు చేశారని నికేష్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ బలోపేతమవుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ హావా కొనసాగుతోందని, మోడీ నాయకత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి గుంటుక శంకర్ సామ రాజిరెడ్డి పుల్లల రాము బండి తిరుపతి రామచంద్రం పంబాల రాజశేఖర్ బోడ భాస్కర్ రెడ్డి నందికొండ సురేందర్ రెడ్డి అనిల్ రెడ్డి గుమ్మడి సురేందర్ రెడ్డి, గుంటుకలక్ష్మీపతి రాజిరెడ్డి అభిలాష్ గణేష్ అనుమండ్లరాజిరెడ్డి బలరాం రెడ్డి అనంతరెడ్డి చంద్రారెడ్డి కొలుపుల మహేందర్ ప్రశాంత్ బోయిన వేణు సంతోష్ భూమేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ మహిళా పురస్కారాల కార్యక్రమం విజయవంతం చేయాలి విశ్వేశ్వర రావు

**-మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ మహిళా పురస్కారాలు**



**కరపత్రం గజ్వేల్ మార్చి 06,**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ మహిళా పురస్కారాలు 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రచయిత గాయకుడు విశ్వేశ్వర రావు అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో పాటల రచయిత స్వరకర్త,గాయకుడు రాయారావు విశ్వేశ్వర రావు మాట్లాడుతూ మా మాతృమూర్తి కీర్తి శేషులు శ్రీమతి రాయరావు విజయ లక్ష్మి పేరు మీద ఉత్తమ మహిళా పురస్కారాలు 2025 కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున అనగా 08 - 03 2025 శనివారం ఉదయం 10 గంటలకు గజ్వేల్ లోని టి పి టి ఎఫ్ భవనంలో నిర్వహించడం జరుగుతుందని ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు మహిళా మణులకు పురస్కారం అందజేసే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం,చేయాలని మా అమ్మగారి పేరు మీద గత సంవత్సరం ఉత్తమ మహిళా పురస్కారాలు ఇవ్వడం జరిగిందని అలాగే ఈ సంవత్సరం కూడా ఉత్తమ మహిళా పురస్కారాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు

# మోటార్ సైకిళ్లు దొంగతనం కేసులో పరారీలో ఉన్న మరొక్క నిందితున్ని అరెస్టు

**కరపత్రం సిద్దిపేట మార్చి 06,**

మోటార్ సైకిల్ల దొంగతనం కేసులో పరారీలో ఉన్న మరొక్క నిందితున్ని అరెస్టు చేసిన సిద్దిపేట టూటౌన్ పోలీసులు సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కేసు వివరాలు తెలియపరుస్తూ నిందితుని వివరాలు తెలియపరుస్తూ మహంకాళి లక్ష్మణ్ఏ రాజు తండ్రి పోచయ్య, (26 ), గ్రామం ఇర్కోడ్, మండలం సిద్దిపేట గతంలో బైక్ దొంగాతనాల కేసుల్లో రిమాండ్ కి పంపిన ఆస సుదర్శన్ నిందితుడితో



కలిసి పలు బైక్ లు దొంగతనాలు చేయడంలో ఆస సుదర్శన్ కూ సహకరించిన పై నిందితుడు బుధవారం అందాజ 1230 గంటలకు సిద్దిపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డు కామన్ దగ్గర సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిబ్బంది కనకరాజు, .ప్రశాంత్, సుధాకర్ రెడ్డి లతో కలిసి నిందితుడిని పట్టుకొని విచారించగా అతను ఆస సుదర్శన్తో కలిసి పలు మోటార్ సైకిళ్ళు దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నాడు. పై నిందితుని వద్ద ఉన్న మోటార్ సైకిల్ హైదరాబాద్ మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం చేసిన బ్లాకు కలర్ పల్సర్ బైక్ నెంబర్ TS 09 EN 1424 గల దానిని స్వాధీనం చేసుకొని పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెటర్ ఓపెనింగ్ చేసిన గజ్వల్ సిఐ బి సైదా



**కరపత్రం గజ్వేల్ మార్చి 06,**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గజ్వేల్ లో నూతనంగా. ఐఓసీ బిల్డింగ్ పక్కన ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెటర్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేసిన గజ్వేల్ సిఐ సైదా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో క్రికెట్ ఎంతో ఆహ్లాదకరం అన్నారు చాలామంది దీన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు ఎలాంటి గొడవలు లేకుండా చూసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్ గౌడ్ నిర్వాహకులు శివకుమార్ సూర్యకుమార్ బాలు తలకుల రాజేశం పాల్గొన్నారు